
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 30 ఏప్రిల్ 2024 పేజీలు 11

### ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించి

# అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి
- జవహర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, అభ్యర్థి రాగిడి
- గెలిచిన వెంటనే జవహర్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తా : అభ్యర్థి రాగిడి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం కాప్ర మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్‌లలో అభ్యర్తి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భారీ ర్యాలీ చేస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌కె ఓటు వేయాలన్నారు. బాలాజీనగర్‌లోని ఓహోటల్‌కె వెళ్లి పూరిలు చేస్తూ, మంగలి షాపుకె వెళ్లి కటింగ్, ఐరన్ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో జవహర్‌నగర్‌ను కార్పొరేషన్ చేసి అభివృద్ధికి కోట్ల రుపాయల నిధలను తీసుకవచ్చి మంచి పట్టణంగా తయారుచేశాన న్నారు. ఎప్పటికి తాను అధికారం మిగతా 2లో



### తాగునీటి ఫిర్యాదులకు

# ప్రాధాన్యం ఇవ్వాలి

**ఎంసీసీ ఫిర్యాదులను సమీక్షించిన జలమండలి ఎండీ**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): బోర్డు దృూఎష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తేది. 29. 04. 2024, సోమవారం రోజున ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జలమండలి ఓ అండ్ ఎం అధికారులతో ఎంసీసీ(మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మ్యాన్ హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని వివరించారు. వాటి నుంచి తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా మ్యాన్ హోళ్లు ధ్వంసమైతే వెంటనే పునర్మిర్మాణం చేపట్టాలని, మ్యాన్ హోళ్ల కవర్లు కనిపించని స్థితిలో ఉన్నా.. వెంటనే కొత్త మూతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసీసీలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలపై ఆరా తీశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృూఎష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, ఓఅండ్ఎం, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ★**ఎస్టీపీలపై సమీక్ష:** అనంతరం ఎస్టీపీలపైనా ఎండీ సమీక్షించారు. చివరి దశలో ఉన్న ఎస్టీపీల పనుల్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. అంతర్గత రోడ్లు, లైటింగ్, గార్డెనింగ్, వాల్ పెయింటింగ్ తదితర పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న ఎస్టీపీల్లో కార్మికుల సంఖ్యను పెంచి పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ కు సిద్ధం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

# ఎన్నికల బరిలో మొత్తం 30 మంది అభ్యర్థులు

**నామినేషన్లను ఉపసంహరించుకున్న 8మంది అభ్యర్థులు -ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి ఎన్నికల్లో పోటీచేసేందుకు నామినేషన్లను సమర్పించిన అభ్యర్థుల్లో సోమవారం 8 మంది అభ్యర్థులు స్వచ్ఛందంగా తమ నామినేషన్లను ఉససంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మిగతా 2లో

# మమ్మల్ని బొంద పెట్టే యత్నం

**మాదిగ జాతిని రాజకీయంగా బొంద పెట్టే పద్ధతి సరైంది కాదు**

- మా రిజర్వేషన్లు మాకు కాకుండా చేసే హక్కు రేవంత్‌కు ఎవరు ఇచ్చారు
- 17 నియోజకవర్గాలను శాసించే స్థాయిలో మేమున్నాం
- మాదిగల ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మాదిగ జాతిని రాజకీయంగా బొంద పెట్టే కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూనుకోవడం క్షమించరాని నేరమని మాజీమంత్రి మిగతా 2లో

# మమ్మల్ని బొంద పెట్టే యత్నం

**● ఆంధ్రా వారి పాలనలో కూడా మా జాతికి అన్యాయం జరగలేదు ● మీరు సేవకులా.... దోపిడీదారులా. ● ఎన్టీఆర్ రద్దు చేసిన పటేల్, పట్వారి వ్యవస్థలను రేవంత్ పునరుద్ధరిస్తుండు ● కాంగ్రెస్ 14 సీట్లు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తా ● 80 లక్షలు ఉన్న తమను కాదని చిన్న జనాభా ఉన్నవారికి సీటు ఇస్తావా ● మాదిగ సంఘాలన్నీ ఏకమై వచ్చే నెల 14న నగరంలో జరిగే మాదిగల ఆవేదన దీక్షకు కదిలి రావాలి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భగ్గుమన్న మాజీ మంత్రి మోత్కుపల్లి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.**

**మొదటి పేజీ తరువాయి :**మోత్కుపల్లి నరసింహులు ధ్వజమెత్తారు. జనాభాలో 80 లక్షలు ఉన్న తమకు పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కేటాయించకుండా, మాదిగ జనాభాలో వారిది ఎంత శాతం తెలియని వారికి టికెట్ ఇవ్వడం తమ జాతిని కించపరచడమేనని అన్నారు. సోమవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగలు మాట్లాడారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ... తమకు ఆంధ్ర వారి పాలనలో కూడా ఇంత అన్యాయం జరగలేదని వాపోయారు. మాదిగ జాతి గోస, బాధ వ్యక్తం చేసేందుకు ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన తమ పట్ల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని అన్నారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చేంతవరకు తమకు రాజకీయ రిజర్వేషన్లు లేవని అన్నారు. ఎన్టీఆర్ మాత్రమే తమ జాతికి అండగా నిలిస్తే ఆ సందర్భంలో నుంచి ఎదిగిన వాడే మోత్కుపల్లి అన్నారు. 1983 వరకు మాకు రెండు లేదా మూడు సీట్లు ఇచ్చి, మిగిలిన సీట్లను మాలలకు ఇచ్చేవారని తెలిపారు. గత రెడ్డి వర్గాలకు చెందిన ముఖ్యమంత్రులు సైతం తమ జాతికి ఎంతో కొంత టికెట్లు ఇచ్చేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా రిజర్వేషన్లు మాకు కాకుండా చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 17 నియోజకవర్గాలను శాసించే స్థాయిలో మేమున్నాం. కానీ మాదిగలను రాజకీయంగా బొంద తీసి బొంద పెట్టే పద్ధతి సరైంది కాదని హెచ్చరించారు రేవంత్ ను సీఎం కావాలన్నదే నేను.. మాదిగల ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అటువంటి కాంగ్రెస్ లోక్సభ ఎన్నికల్లో ఒక్క సీటు కేటాయించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. ఒక్కో ఇంట్లో రెండు మూడు టికెట్లు ఇచ్చిన రేవంత్ రెడ్డి తమకు ఒక్క సీటు ఇచ్చేందుకు ఎందుకు భయపడ్డాడని అన్నారు. 9 సీట్లు ఒకే కులానికి ఎందుకు ఇచ్చాడని ప్రశ్నించారు. మాదిగలు, గౌడలు ,పద్మశాలీలు గొల్ల కురుమలు, చాకలి ,మంగలలు చట్టసభల్లోకి పోవద్దా... రెడ్లు మాత్రమే వెళ్లాలా అని ఆక్రోశించారు. మీరు సేవకులా... దోపిడీదారుల అని ప్రశ్నించారు. మీ వైఖరిలో మార్పు రాకుంటే సమాజం విచ్ఛిన్నం అవుతుందని హెచ్చరించారు. రేవు పార్లమెంటులో మాదిగల రిజర్వేషన్ బిల్లు వచ్చినప్పుడు, మాట్లాడేందుకు మాదిగ కులస్తుడు ఉండొద్దా అని అన్నారు. సర్జికల్ స్ట్రైక్ ను రేవంత్ రెడ్డి మాదిగలపై చేస్తుందని అన్నారు. అసెంబ్లీలో 9 ఇచ్చి, పార్లమెంటులో ఒక్కటి ఇవ్వకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని అడిగారు. రానున్న ఎన్నికల్లో 14 స్థానాలు కాంగ్రెస్ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రకటించారు. గౌడలకు కూడా ఈ ఎన్నికల్లో ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. 11 జనరల్ సీట్లలో రెండు తప్ప అన్ని ఒకే కులానికి ఇవ్వడం అధికార పంపిణీ అవుతుందని నిలదీశారు. మాదిగ సంఘాలన్నీ ఏకం కావాలని, శ్రీహరి మాదిగ కాదని గతంలో ముఖ్యమంత్రి చెప్పాడని గుర్తు చేశారు. మాదిగల కన్నీరు ఊరికే పోదని.. నీ కన్నా కేసీఆర్ నయమని అన్నారు. రైతుబంధు, దళిత బంధు, రుణమాఫీ, తులం బంగారం, రూ 2500, తదితర పథకాల ఊసే ప్రస్తుతం లేదని చెప్పారు.కనుక మాదిగలు రేవంత్ ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తాను శవమైన... ప్రతి నియోజకవర్గం తిరుగుతూ ,కాంగ్రెస్ ధమన నీతిని ఎండగడతానని తెలిపారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలు ప్రధాన పాత్ర పోషించారని తానే స్వయంగా చెప్పాడని అన్నారు. తాను ఎక్కడ పోటీ చేసిన తన గెలుపుకు మాదిగలు సహకారం అందించారని స్వయంగా రేవంత్ చెప్పినట్లు తెలిపారు. రేవంత్ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న వ్యక్తి మోత్కుపల్లి నర్సింహులు, కానీ ప్రస్తుతం తనవల్ల మోత్కుపల్లికి అవమానం జరిగింది. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనకు ఏనాడు జరగని అవమానాలు ,రేవంత్ రెడ్డి వల్ల ప్రస్తుతం జరిగాయి. మూడు లోక్సభ స్థానాల్లో కాంగ్రెస్ ఒక్క సీటు ఇవ్వకపోవడం ముఖ్యమంత్రి వైఖరిని బయటపెట్టిందని అన్నారు .తెలంగాణలో కాంగ్రెస్ నుండి మాదిగలకు ప్రాధాన్యం లేకుండా పోతుందని తెలిపారు .రేవంత్ మాలలతో కుమ్మక్కై మాదిగలకు అన్యాయం చేస్తుందని ఆక్రసించారు. మాలల్లో ప్రస్తుతం అర్హత ఉన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో అద్దంకి దయాకర్. ఇతనికి కంటోన్మెంట్ లేదా పార్లమెంటు స్థానాల్లో ఏ ఒక్కటి ఇవ్వకుండా వివేక్ కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇస్తారని నిలదీశారు. మల్లు రవికి ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారు, ప్రభుత్వంలో ప్రధాన పాత్రలో మల్లు భట్టి విక్రమార్క ఉన్నాడు కదా.. కడియం శ్రీహరి కులం గురించి విచారణ జరపాలని రేవంత్ రెడ్డి గతంలో గొంతు చించుకున్న మాట నిజం కాదా.. అన్నారు. వరంగల్ లో ఎంతోమంది మాదిగ జాతి నాయకులు ఉండగా కడియం కావ్య కు ఎందుకు ఇచ్చారు. మాదిగ జాతికి చెందిన సంపత్ కు టికెట్ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. జగిత్యాలలో ఓడిపోయిన జీవన్ రెడ్డికి నిజామాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చారు కానీ ,అలంపూర్లో ఓడిపోయిన సంపత్ కి నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఎందుకు ఇవ్వలేదు అని గద్దించారు. తెలంగాణలో ఉండే మాదిగలు కాంగ్రెస్ పార్టీపై పార్టీలకతీతంగా నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి మాదిగలకు చేసిన ద్రోహం పై మే 4న ఒక్కరోజు పార్టీలకు అతీతంగా మాదిగల ఆవేదన దీక్షను ఇందిరాపార్క్ లేదా అంబేద్కర్ విగ్రహం లేదా జగజ్జీవన్ రావు విగ్రహం వద్ద ఎక్కడైనా చేపడతామని పిలుపునిచ్చారు. మోత్కుపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో మాదిగలు, బీసీలు అందరూ పాల్గొని తిరగబడాలని పిలుపునిచ్చారు. తామిద్దరం మాదిగ ఆత్మగౌరవ పరిరక్షణ యాత్రను అన్ని నియోజకవర్గాల్లో చేపట్టి కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేస్తున్న ద్రోహాన్ని ఎండగడ తామని ప్రకటించారు. ఈ సమావేశంలో గోవిందు రాజేష్ మాదిగ, సోమశేఖర్ మాదిగలు పాల్గొన్నారు.

## మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా సోమవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ నియోజకవర్గంలోని టోలిమజీద్ కాంప్లెక్స్, కనకదుర్గా కాలనీ తదితర బస్తీల్లో పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఏన్నికల ప్రచారం నిర్వహించి, వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో మరోసారి మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకే ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## మే డే వేడుకలకు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ని సోమవారం కెకెసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, రాజీవ్ గృహకల్పలో మే నెల 1వ తేదీన నిర్వహించబోయే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయమని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కెకెసి నాయకులు సంపత్ రెడ్డి, రేఖ, ఖమ్రుద్దీన్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, షేక్ బాబు మియా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల బరిలో మొత్తం 30 మంది అభ్యర్థులు

**మొదటి పేజీ తరువాయి :**మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉసంహరణలో భాగంగా మొత్తం 38 మంది అభ్యర్థుల్లో 8మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ఆయన తెలిపారు. ఏన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు,సాధారణ పరిశీలకులు,అభ్యర్థుల సమక్షంలోనే గుర్తులను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ పరిశీలకులు పి.ఐ. శ్రీవిద్య,డి.ఆర్.ఓ. వెంకటాచారి,నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మొదటి పేజీ తరువాయి :**ఉన్న లేకున్న జవహర్‌నగర్ అంటే నా గుండెఖాయ అని తెలిపారు. ఈప్రాంత ప్రజలంటే తనకు చాలా ఇష్టం అని, వారికి నిశ్వార్థంగా ఎల్లప్పుడు సేవ చేస్తానని పేర్కొన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు లొకసభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపిస్తామన్నారు. ఎంపీగా గెలిచిన వెంటనే జవహర్‌నగర్‌కు ప్రత్యేక ప్యాకేజ్ తెచ్చి మరింత అభివృద్ధి చేస్తానని అభ్యర్థి రాగిడి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు భాషహోని కొండల్‌ముదిరాజ్, మాజీ మేయర్ కావ్య, కార్పోరేటర్లు మునిగాల సతీష్‌కుమార్, గండి రాంచందర్, ఆలూరి సంగీత, మేక లలితయాదవ్, జిట్టా శ్రీవాణిరెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, ఉద్యమకారులు డాక్టర్ రాజశేఖర్, జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, సింగన్న బాలరాజ్‌గౌడ్, కూటికంటి వెంకటేష్‌గౌడ్, కోనేరు భాస్కర్, ఆనందాస్ ప్రకాష్, వెంకట్‌నర్సయ్య, సుధాకర్‌చారి, ఖాసీం, మూల సోమయ్యగౌడ్, పర్శరాములు,శ్రీరాములుచారి, హోటల్ సత్యనారయణ, నాయకులు హైమద్ పాషా, రామానుజ, సత్యం, సాగర్, నరేష్, దిలీప్, కొమురయ్య, మహిళలు గున్న సంధ్య, మమత, మంజుల ,జనలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మొత్తం 45 మంది అభ్యర్థులు -ఆర్.ఓ.హేమంత్ కేశవ్ పాటిల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి లోక్‌సభ ఏన్నికల్లో పోటీ చేసేందుకు మొత్తం 46 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, వాటిలో ఒకరు సోమవారం తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకున్నట్లు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. సోమవారం బల్దియా జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏన్నికల్లో పోటీ చేస్తున్న 45 మంది అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి ప్రత్యేకంగా ఆయా అభ్యర్థులకు ఏన్నికల గుర్తులను కేటాయించారు.

## గీతమ్‌కు క్యాన్సర్ పరిశోధనా ప్రాజెక్టు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : రేడియోథెరపీ రెసిస్టెంట్ ట్రస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్స్ ఫెరిటినో ఫాగి, ఐరన్ మెటబాలిజం యొక్క శక్తి వంతమైన నియంత్రణలను లక్ష్యంగా చేసుకునే పరిశోధనా ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి కేటాయించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారత ప్రభుత్వం, అణుశక్తి విభాగం (డీఏఈ)లోని బోర్డ్ ఆఫ్ రీసెర్స్ ఇన్ న్యూక్లియర్ సెన్సెస్ (బీఆర్ఎన్ఎస్) దీనికోసం రూ.33 లక్ష ల ను మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.గీతం స్కూల్ ఆఫ్ సెర్చ్, బెస్ట్ సెన్సెస్ (బయోకెమిస్ట్రీ) విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి అ పాండ్రంగి ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా (సీఐ) పనిచేస్తారన్నారు. అదే నిభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార మంథారి సహ పరిశోధకుడిగా (కోపీఐ)గా వ్యవహరిస్తారని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో సవాళ్లను ఎదుర్కోవడంలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో వారు. పరిశోధించనున్నారని, దానికోసం ప్రభుత్వం నుంచి నిధులు సాధించిన డాక్టర్ శాంతి అత, డాక్టర్ రామ్ కుమార్లను వీసీ అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్ పార్టిసిపేషన్ డ్రైవ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మే 13, 2024న జరగనున్న లోక్సభ ఎన్నికల కోసం రాష్ట్రం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తమ కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులైన జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, తెలంగాణ తో కలిసి , తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఓటరు భాగస్వామ్యాన్ని మరియు పౌర స్ఫూఎహ ను పెంపొందించడానికి ఒక కార్యక్రమంను ప్రారంభించింది. ప్రజలకు నేరుగా చేరుకోవటం తో పాటుగా ఓటు వేయమని అభ్యర్థించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 700 ఆధునిక రిటైల్ అవుట్లెట్లలో యాప్ మరియు ఓటర్ల యావ్కు క్యూఆర్ కోడ్లతో కూడిన 20 లక్షల బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ బ్యాగ్లను పంపిణీ చేసే ఖచ్చితమైన ప్రణాళిక, వినూత్న ప్రచారం, ప్రారంభించింది. ఓటరు జాబితాలో తమ పేరును గుర్తించడానికి మరియు ఓటు వేయడానికి వారి బూత్లను గుర్తించడానికి ఓటర్లు సహాయపడటానికి బ్యాగ్లలో క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం పట్టణ మరియు నగర ఓటర్లు ముందుకు వచ్చి తమ ఓటు వేసేలా ప్రోత్సహించటానికి, వారిని నేరుగా చేరుకోవడానికి మరియు ఓట్చే వేయడానికి సహాయపడుతుంది. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వికాస్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రత్యక్ష ఓటర్లను చేరుకునే పైలట్ ప్రాజెక్ట్ జరిగింది. పట్టణ మరియు నగర ఓటర్ల అభిప్రాయాల ఆధారంగా, ప్రజలకు మరింతగా తమ బాధ్యతను గుర్తించేందుకు మరియు క్యూఆర్ కోడ్ని స్కాన్చేయడానికి వీలుగా 700 ఆధునిక రిటైల్ అవుట్లెట్లలో 20 లక్షల బ్రాండెడ్ బ్యాగులను ముద్రించి పంపిణీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నిర్ణయించింది. వీటి ద్వారా ఓటర్ల జాబితాలో వారి పేరును గుర్తించడం మరియు వారి పోలింగ్ బూత్లను కనుగొనడం కూడా ఈ బ్యాగ్ లతో సాధ్యమవుతుంది. జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్లో సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం యొక్క ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమై తమ ఓటు వేయడానికి అర్హులైన ఓటర్లను చైతన్యపరిచే మిషన్లో భాగమయ్యే అవకాశం ను జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్కి విస్తరింపజేయాలనే తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నిర్ణయం పట్ల మేము చాలా ఆనందంగా వున్నాము. ఓటర్లను ప్రత్యక్షంగా చేరుకోవడం కోసం, బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ బ్యాగ్ల పంపిణీ చేయటం జరుగుతుంది, ఇది ప్రజలు తమ ఓటు వేయడానికి వారి బాధ్యతను గుర్తు చేస్తుంది అని అన్నారు.

# హిందువుల ఇండ్లపై నుండి కాషాయం జెండాలు తొలగించే చర్యలు మానుకోవాలి

## రాజ్యాంగం కల్పించిన హిందువుల ప్రాథమిక హక్కులను కాపాడాలి - విశ్వాసాలను గౌరవించాలి : విశ్వ హిందూ పరిషత్ డిమాండ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపెట్టి భాగ్యనగరంలోని జంట నగరాలైన సికింద్రాబాద్, హైదరాబాద్‌లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ సిబ్బందిని ఉపయోగించి తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హిందువుల ఇండ్లపై ఉన్న కాషాయం జెండాలను తొలగించడాన్ని విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని వి.హెచ్.పి రాష్ట్ర కార్యదర్శి శాలివాహన పండరీనాద్, రాష్ట్ర సహ కార్యదర్శి డా. రావినూతుల శశిధర్‌లు పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తు హిందువుల విశ్వాసాలను కించపరుస్తున్న ఇలాంటి చర్యలు వెంటనే మానుకోవాలని లేదంటే హిందూ సమాజం నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొవాల్సి ఉంటుదని వారు హెచ్చరించారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ రోజులను తలపించేలా నిజాం రజాకార్ ఎజెండా అమలు చేయాలని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే ప్రజాస్వామ్య బద్ధంగా తిప్పి కొడతామని వారు తెలిపారు. కాషాయం హిందూ సంస్కృతిని – హిందూ ఘన చరిత్రను – హిందూ వారసత్వానికి ప్రతీక అందుకే అయోధ్య శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి హిందువు గర్వంగా తమ తమ ఇండ్లపై కాషాయ జెండాలు ఎగురవేసుకొని జాతీయ గొప్పదనాన్ని చాటుకున్నారన్నారు. హిందువులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాసే అధికారం ప్రభుత్వాలకు గానీ ప్రభుత్వ సంస్థలకు గానీ లేదని విహెచ్‌పి గుర్తు చేస్తుందని వారు తెలిపారు. హిందువుల ఇండ్లపై కాషాయం జెండాలు తొలగిస్తున్న ప్రభుత్వానికి ముస్లిం ఇండ్లపై ఉన్న ఆకుపచ్చ జెండాలు కొనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. ఇటీవల వెలుగు చేసిన అంశాలలో అధికారంలో ఉన్న పార్టీల మెప్పు కోసం కొంతమంది పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును చూసి సభ్య సమాజం చీదరించుకుందని, తెలంగాణలోని పోలీసులు దారుస్సలాం ఎజెండాకు దాసోహం కాకుండా, గాంధీ భవన్ ఎజెండాతో చేతులు కలుపకుండా రాజ్యాంగ బద్ధంగా నిర్వహించి తెలంగాణ పోలీసు శాఖ గౌరవాన్ని కాపాడాలని విహెచ్‌పి కోరుకుంటుందని, తెలంగాణ డిజిపి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వెంటనే చర్యలు తీసుకొని హిందువుల ప్రాథమిక హక్కులు కాపాడి హందువుల విశ్వాసాలు గౌరవించాలని విహెచ్‌పి డిమాండ్ చేస్తుందని కార్యదర్శి పండరీనాద్, రాష్ట్ర సహ కార్యదర్శి డా. రావినూతుల శశిధర్‌లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## మలక్‌పేట్ నియోజకవర్గంలో ప్రజలనుంచి ఆదరణ పొందిన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మహ్మాద్ వలీఉల్లా సమీర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ సోమవారం మలక్‌పేట్ నియోజకవర్గంలోని ఆజంపురా,కమల్‌నగర్ తదితర బస్తీల్లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఏన్నికల పాదయాత్ర నిర్వహించగా,స్థానికులనుంచి విశేష స్పందన లభించింది. . ఈ సందర్భంగా ఆయన స్థానికులనుద్దేశించి ప్రసంగిస్తూ పాత బస్తీని మార్చడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని ఆయన చెప్పారు. సుమారు 50వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి,భారీ ప్రాజెక్టులను ప్రకటించారని,ఇది ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. పాత బస్తీలో మెట్రో రైలుకు శ్రీకారంచుట్టిన ఘనతకూడ సి.ఎం. రేవంత్‌రెడ్డికే దక్కిందని,మూసి నదిని పునరుజ్జీవింపచేయడం లక్ష్యంగా పెట్టుకుందనిఇది లండన్‌లోని థేమ్స్ మాదిరిగానే నిర్మించబడిన రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్దబడుతుందన్నారు. 1984నుంచి మజ్లీస్ పార్టీ ఈ నియోజకవర్గంగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి, అభివృద్ధిలోమాత్రం పూర్తిగా విఫలమయిందని ఆయన విమర్శించారు.



కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధికి ఒక్క రూపాయికూడా కేటాయించలేదని ఆయన ఆరోపించారు. ఈ పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేగంబజార్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచారానికి బిఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ విశేష ఆదరణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ సోమవారం బేగంబజార్ డివిజన్‌లోని హరిజన్ సంగం,శంకర్‌బాగ్, గౌలిగూడ,అబుషా టాకియా ప్రాంతాల్లో ఇంటింటికివెళ్ళి ఏన్నికల కరపత్రాన్ని అందజేసి,బి.ఆర్.ఎస్.పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి పాదయాత్రచేసి, ఇంటింటికివెళ్ళి ఓటర్లను కల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. బి.ఆర్.ఎస్. పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తమ పార్టీకే ఓటువేయాలని, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం - ఈటల రాజేందర్‌ను గెలిపించుకుందాం : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాల్కాజ్‌గిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, బాలాజీనగర్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ప్రజా సంక్షేమం కోసం పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్దిని గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్యను అభినందించిన వేముల లచ్చయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తమ సేవా తత్పరతను చాటుకుంటున్న మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్యను సీనియర్ సిటిజన్ వేముల లచ్చయ్య అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్త దాన శిబిరాలతో పాటు వృద్దుల, వికలాంగులకు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు అండగా ఉంటున్న శంకరయ్య అభినందనీయుడని ఈ సందర్భంగా లచ్చయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాజిక సేవకులను సత్కరించుకోవడం ద్వారా వారిని ప్రోత్సహించి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన ఉత్సాహాన్ని అందించినట్లు అవుతుందన్నారు. శంకరయ్యను స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వేముల లచ్చయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చేపూరి సునీత, భూతం మల్లయ్య, సైదమ్మ, చేపూరి మహేష్, చేపూరి యాదయ్య, లింగమ్మ, వేముల సాయిలమ్మ, చైతన్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి సంపూర్ణ మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



కొంపల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలువు కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల్ నాగులూరు గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలువు మేరకు ఈటల రాజేందర్ గెలువు కోసం ప్రచారం చేస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు తమ అమూల్యమైన ఓటును బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, గడ్డం కురుమయ్య, నిరంజన్, అరుణ, సుమలత నాగులూరు, బిజెపి నాయకులు తుడం సాయిరాం, ఈ శరత్ కుమార్, ఎస్ వెంకటేష్, టి ప్రదీప్, ఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిగా ప్రజలకు ఏమి మేలు చేశారు ??

## - ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ అభివృద్ధి కావాలంటూ, బిఆర్ఎస్‌కే మా ఓటు - సనత్ నగర్ ఓటర్లు, సనత్ నగర్ పార్టీ కార్యాలయం ప్రారంభం





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; కేంద్రమంత్రి గా సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పగలరా అని కిషన్ రెడ్డి ని సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్ నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జి లు వెంకట్ రెడ్డి, మేడే రాజీవ్ సాగర్, సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి లతో కలిసి సనత్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సనత్ నగర్ లోని డి ఎస్ ఎం కాలనీ నుండి అశోక్ కాలనీ, వెల్ఫేర్ గ్రౌండ్, శ్యామల కుంట, ఉదయ్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా 60 ఫీట్ రోడ్డు వరకు ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో స్వాగతం పలికారు. సనత్ నగర్ బస్టాండ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల లలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిజెపి కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రచారంలో సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, కరీం లాలా, ఫాజిల్, నోమాన్, పి. శేఖర్, రాజేష్ ముదిరాజ్, అశోక్ యాదవ్, శ్రీహరి, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు, కుమార్, వనం శ్రీనివాస్, శ్యామ్ సన్, జమీర్, పుష్పాలత, సరిత గౌడ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అంకుర హెూమ్స్ ఐకాన్ వెస్ట్ ప్రాజెక్ట్‌లో విల్లాస్ కొని మోస పోకండి

## భూమి యజమాని మారేలా అమర్జీవి వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వివాదాస్పద భూమిలో అంకుర హోమ్స్ కడుతున్న విల్లాస్ కొని మోసపోవద్దని భూమి యజమాని మారేలా అమర్జీవి తెలిపారు . ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సూర్య, సునీల్ లతో కలిసి వారు మాట్లాడారు... చేవెళ్ల లోని శంకర్పల్లి మండలం, ఫతేపుర గ్రామం లో సర్వే నంబర్ 21,23,24 లో తమకు వారసత్వ భూమి ఉందన్నారు.. ఈ భూమిని తమ మేనమామ బీరల్ల భీరేశ , తన తల్లి మారెళ్ళ వనజ, పిన్ని స్వరూపారాణులకు తెలియకుండా అంకుర హోమ్స్ వారికి డెవలప్మెంట్ రీత్యా అప్పగించాడని చెప్పారు. దీనిపై తాము రంగారెడ్డి జిల్లా కోర్టులో కేసు వేయగా కోర్టు స్టే విధించిందని అన్నారు. అయినా అంకురా హోమ్స్ భూమిలో 94 అక్రమ విల్లాసును నిర్మించడమే కాకుండా, అమ్మకానికి పెట్టి కొన్నవారికి సేల్ డీడ్ కూడా చేస్తుండడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కనుక ప్రజలు ఎవ్వరూ అంకుర హోమ్స్ ఐకాన్ వెస్ట్ ప్రాజెక్ట్ లో ప్లాట్లు కొని మోసపోవద్దని వారు విజ్ఞప్తి చేశారు. కోర్టులో వ్యవహారం నడుస్తూ... ఈ భూమిపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని స్టేవున్న ఎలా నిర్మిస్తున్నారని సంస్థ చైర్మన్లు ,బిల్డర్ తిమ్మాయ గారి జయపాల్ రెడ్డి, వెంకట రాఘవ మోగంటి లను నిలదీశానని అన్నారు. దీనిపై వారు తనను నోటికొచ్చినట్లు దూషించడమే కాకుండా ,తమకు అడ్డు వస్తే ఈ భూమిపై నిన్ను లేకుండా చేస్తామని, అధికారులు రాజకీయ నాయకుల అండదండలు తమకు పుష్కలంగా ఉన్నాయని తమను ఎవరు ఏమి చేయలేరని బెదిరించినట్లుగా తెలిపారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని కోరారు. తన ప్రాణాలకు, కుటుంబ సభ్యులకు ఎటువంటి నష్టం జరిగిన.. బిల్డర్ లు తిమ్మాయ గారి జయపాల్ రెడ్డి.. వెంకట రాఘవ మొగంటి తో పాటు తన మేన మామ బీరెళ్ళ బీరేశలు పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ వ్యవహారంలో సీబీఐ చేత దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూ కుంభకోణంను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కుర్మగూడ డివిజన్‌లో ఎమ్మెల్యే జాఫర్‌సన్ మిరాజ్ ప్రచారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని కుర్మగూడ డివిజన్లో ఎంఐఎం అధ్యక్షుడు మరియు హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ కి ఓటు వేసి గెలిపించాల్సిందిగా యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసదుద్దీన్ ఓవైసీ కి ఓటు వేసి గెలిపిస్తే హైదరాబాద్ ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనుల గురించి ఒకటి ఒకటిగా యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ వివరించారు. మే 13న హైదరాబాద్ ప్రజలు ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎంఐఎం గెలిపియాల్సిందిగా కోరారు...

## రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేమురి మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరి బాబు ,ప్రధాన కార్యదర్శి సార అనిల్, ,శివ కుమార్ ,శ్రీకాంత్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ . మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ పార్టీ యువ నాయకుడు బైరీ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ , సోషల్ మీడియా అధ్యక్షుడు బైరీ భాస్కర్ గౌడ్, మహిళ నాయకులు సరోజ, సుజాత, భాను, సార తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షం : చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకుపోతుందని మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను పాషా అన్నారు. కూకట్ పల్లి నియోజకవర మూసాపేట్ డివిజన్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే.. మాటపై నిలబడే పార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశంలో రైతన్న ఆదుకున్నది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. పేదలకు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు భూములు ఇండ్లు ఇచ్చిన ఘన చరిత్ర కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చంపాపేట్‌లో తల్లి గెలుపు కోసం కుమార్తె ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్లోని డిఫెన్స్ కాలనీ పార్క్ లో డివిజన్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన డిఫెన్స్ , ఎస్ వి , మాధవ నగర్ , దుర్గ నగర్ కాలనీల వాసుల తో మార్నింగ్ వాక్ లో మన ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ఆమె కుమార్తె మనిషా రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఇంటింటి ప్రచారం లో భాగంగా లక్ష్మి గణేష్ నగర్, కిరికిరి నగర్ ,బైరమల్ గూడా, ఓల్డ్ విలేజ్ లో ప్రచారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ సోమ రమణారెడ్డి , నల్ల రఘుమా రెడ్డి డివిజన్ నాయకులు సూర్య ప్రకాష్ గుప్త ,ప్రవీణ్ గౌడ్, బద్రీనాథ్ ,తోకటి కిరణ్ ,కారుకొండ శివ, బండి సురేందర్, అబ్దుల్లా ,రఘు ,గోపాల్ ముదిరాజ్ ,అనసూయ ,వరలక్ష్మి ,గడ్డం వెంకటేష్ ,యాదగిరి, కేకే రాము యాదవ్, దాసరి వెంకటేష్, రణధీర్ రెడ్డి, చింటూ, రాజా, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ నియోజకవర్గంలోని పూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోదీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ నాయకులకు నిద్రలు పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ముందు నిలబడలేకనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఈసారి ఎన్నికల్లో హిందువులంతా ఏకమై భారతీయ జనతాపార్టీకి, నరేంద్రమోదీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే రాహుల్ గాంధీ ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం ఓట్లను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్సిఐ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిడి

**అభినందనలు తెలిపిన సామాజిక వేత్తా పుట్టా రామకృష్ణతో పాటు పలువురు ప్రముఖులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా గొండ్యాల దుర్గా ప్రసాద్ ( జి డి) కు పదోన్నతి లభించింది. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దుర్గాప్రసాద్ ఇప్పటి వరకు హెచ్ అర్సి ఐ లో రాష్ట్ర కోఆర్డినేటర్ గా భాధ్యతలు చేపడుతున్నారు. ఆయనకు నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమిస్తూ చైర్మన్ రవీందర కుమార్, నేషనల్ సెక్రటరీ డాక్టర్ దేవ భూషణ్ నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా దుర్గా ప్రసాద్ కు సామాజిక వేత్తా పుట్టా రామకృష్ణ తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ జనసమితి ఆవిర్భావ వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ జన సమితి ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రాంనగర్ గుండు చౌరస్తాలో ఏర్పాటుచేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య హాజరై జండా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఆవిర్భవించిన జన సమితి ఆశయాలను కొనసాగించడానికి కృషి చేస్తుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, బడుగు బలహీన వర్గాల, దళితుల, ఆదివాసీల రిజర్వేషన్లను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ అసెంబ్లీ తెలంగాణ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ నగర కార్యనిర్వాహక కార్యదర్శి పు నీ రెడ్డి జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పులిపాటి సుధాకర్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ నగర బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, నగర కోశాధికారి సురేష్ కుమార్ ,నగర ఉపాధ్యక్షుడు ఎం లక్ష్మణ్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, నగర కార్యదర్శి రసూల్ నాయకులు నాగభూషణం, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగర అభివృాఎద్ధిపై ప్రత్యేక దృాఎష్టి సారించిందని.. మెట్రోను అటు ఎయిర్ పోర్టుకు, ఇటు హయత్ నగర్ వరకు విస్తరిస్తుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి హస్తినాపురం డివిజన్ లోని నందనవనం, అగ్రికల్చర్ కాలనీలలో మధుయాష్కి గౌడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ని గత ఎన్నికలలో ఎంపీగా గెలిపించినట్లుగానే సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలను తాము కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అగ్రికల్చర్ కాలనీలో పార్కు, ఓపెన్ జిమ్ ను మంజూరు చేయిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే ఎంతో ఇష్టమని, ఆయనకు ఇక్కడికి ప్రజలతో ఎంతో అనుబంధం ఉందని.. సునీత మహేందర్ రెడ్డి ని గెలిపిస్తే రేవంత్ రెడ్డి ని గెలిపించినట్లేనని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు బలం బిఆర్ఎస్ : కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు బలం భరోసా బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని గోపాల్ నగర్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని డివిజన్ ప్రజలను కోరారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గం లోని ముఖ్యంగా కేపీహెచ్బీ డివిజన్ కు నిధులు కొరత రాకుండా అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారని దీనికి మనం రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని అన్నారు.. అదేవిధంగా రాగిడి లక్ష్మారెడ్డికి డివిజన్ నుండి అఖండ మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు... కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, సురేష్ వర్మ, సూరిబాబు, దొరబాబు, శివరామకృాఎష్ణ, రాజు, జగదీష్, గణేష్ నాయక్, అల్లం వెంకటేశ్వరరావు, త్రినాథ్, సాంబశివరావు, గిరి యాదవ్, రాజా వెంకటరావు, ఉన్నం శ్రీను, ఏసుబాబు, రాములు, అర్జున్ రావు, భవాని, లత, మల్లికాంబ, విజయ, హేమ, కృాఎష్ణకుమారి, పద్మా రెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన బిసి సంఘాల జెఎసి చైర్మన్ ఓరుగంటి వెంకటేశం గౌడ్





కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరించి, కొన్ని కారణాల వలన కాంగ్రెస్ పార్టీని వదిలి, బి.ఆర్. యస్ పార్టీలో చేరిన ఓరుగంటి వెంకటేశం గౌడ్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్ , జగ్గారెడ్డి ల సమక్షంలో సోమవారం తిరిగి గాంధీభవన్ వేదికగా స్వంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతు, కాంగ్రెస్ హైపార్టీ తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన వాగ్దానాలైన 6 గ్యారెంటీలు అమలుకై, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న శక్తివంచన లేకుండ కృాఎషిచేయుచున్నారని, అదేవిధంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చుతు ప్రజా ప్రభుత్వంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువని, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, రాజకీయ అవకాశాలు ఎక్కువ వస్తాయని నమ్మి తిరిగి కాంగ్రెస్లో చేరానని అన్నారు. ఇటీవల బి.సి.ల జనాభా గణన కోసం అసెంబ్లీ తీర్మాణం. ప్రవేశపెట్టి ఆమోదింపచేశారని, ఇది బి.సిల యెడల కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని, అదేవిధంగా అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలలో అవినీతికి తావు లేకుండ, నిజమైన అర్హులకు అదేవిధంగా కృాఎషి చేయుచున్నారని, కావున ఇలాంటి పార్టీలో చేరి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మెజార్జీ సీట్లు గెలిపించుటకు తనవంతు కృాఎషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, జంగారెడ్డి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లిలో పాల్గొన్న కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృాఎహ కల్ప, రామయ్య గూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృాఎతీ, సాంప్రదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైనని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని ఆమె తెలిపారు. భారత దేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలువుతున్న నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొండా సంగీతా రెడ్డి చెప్పారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు. దేశాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపించడానికి నరేంద్ర మోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనింప జేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని గెలిపించాలని కొండా సంగీతా రెడ్డి కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా సంగీతా రెడ్డి సూచించారు. ఆమె వెంట వికారాబాద్ బీజేపీ నేత మాధవరెడ్డి, పలువురు మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం
- కెపిహెచ్‌బిలో గడపగడపకు ప్రచారం చేసిన :బండి రమేష్
- ప్రచారంలో దూసుకుపోతున్న కేపిహెచ్‌బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, పేద ప్రజలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ, కెపిహెచ్బి డివిజన్ ఇన్చార్జి బాలాజీ పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి ఎమ్ఐజి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరారు. చేరిన వారిలోయువ నాయకులు రాజేష్, సుబ్బు మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సోనీ, సరోజ, దుర్గా, డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి నాయకత్వంలో ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో సాగుతున్న పాద యాత్ర లో పాల్గొన్న మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి . నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాగోల్ డివిజన్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జైపూరి కాలనీ ఫత్తుల గూడా, 58 సర్వే నెంబర్ మరియు డివిజన్ లో పలు కాలనీల లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన పట్నం సునీత – మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే మన ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుంది అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి, అహంకారపురితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో... అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రం లో కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి వచ్చే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానీ గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, జోగు రాములు, డివిజన్ నాయకులు కృపాకర్ రెడ్డి, చెరుకు చిరంజీవి, జైపాల్ రెడ్డి, భవాని, బద్రు నాయక్,వినయ్, మహిళా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల భవిష్యత్తుకు నాది భరోసా - కొండా విశ్వేశ్వర్ రెడ్డి




హైదరాబాద్, 29 ఏప్రిల్ 2024: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని భవిష్యత్తులో అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లోనిర్వహించిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. చేవెళ్లలోని యువతి యువకులకు ఉపాధి మార్గం చూపే బాధ్యత తనదన్నారు. గతంలో తన ఎంపీగా ఉన్న సమయంలో అనేక స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాములు పెట్టి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. మరోసారి తనని గెలిపించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు చేవెళ్ల ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు. రానున్న రెండు వారాలు దేశంలోని యువతి యువకుల బంగారు భవిష్య త్తుకు అతి కీలకమని అన్నారు. దేశ అభివృద్ధి కోసం పాటుపడిన భారతీయ జనతా పార్టీని, నరేంద్ర మోడీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ చేపట్టిన పనులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ రాజకీయాల పేరిట ముస్లిం మైనార్టీలను విభజిస్తుందని వారి కుట్రలను చదువుకున్న విద్యార్థులు యువకులు, విజయవంతంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఆదర్శంగా నిలవాల్సిన రాహుల్ గాంధీ యూపీలో పోటీ చేయలేక పారిపోయాడని ఏద్దేవా చేశారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు బీజేవైఎం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహిస్తున్న బండి మధు, గట్ల రవీంద్ర

### రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : బండి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశ అభివృద్ధి పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికలలో గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బండి మధుసూదన్ రావు పేర్కొన్నారు. సరూర్ నగర్ డివిజన్ విజయపురి కాలనీలో సోమవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర ఆధ్వర్యంలో గడప గడపకు పాదయాత్ర చేస్తూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పని చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రంజిత్ రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీకి చేవెళ్ల పార్లమెంటును బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వున్నా గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ బిసి నాయకుడు గట్ల రవీంద్ర, యాదవరెడ్డి, దుర్గ ప్రసాద్, ఏవి.రావు, ఆనంద్ కుమార్, గోపాల్ రావు, నాగేష్, సందీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్లే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ సబ్ స్టేషన్ వద్ద పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .డాక్టర్.జి రంజిత్ రెడ్డి గకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, సంగమేష్, అగ్రవాసు, యాదగిరి, నాగేషగౌడ్, జనార్దన్, కె.శ్రీనివాస్, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, భిక్షపతి, షకీల్ మున్నా, సత్యనారాయణ, సన్యాసిరావు, రాజు, బాలస్వామి సాగర్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, వుట్టం దేవి, శ్యామల, సరిత, లీలా, పర్వీన్, నికత్ ఫాతిమా, యస్మిద్, మహముదా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ముందుకు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపిహెచ్బీ కాలనీలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక తో కలిసి స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు కేపిహెచ్బి కాలనీలోని 2వ, 3వ రోడ్లలో ఇంటింటికి తిరుగుతూ

## కార్పొరేటర్ శిరీష బాబురావు

బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు... ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.. కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద , డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి , సీనియర్ నాయకులు పవన్ కుమార్, తిరుపతిరావు, జాన్ మోజేస్, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి గెలుపుకోసం కష్టపడండి : మేకల సారంగపాని జిల్లా ప్రధాన కార్యదర్శి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు దళిత వర్గాలు వాళ్ళ బంగారు భవిష్యత్తు కోసం భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి విజ్ఞప్తి చేసారు. శ్రమలలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు పూరి గుడిసెలలోకి వెళ్లి వారికి పూర్తి స్థాయిలో భరోసా కల్పించాలని వారికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని కిషన్ రెడ్డిని రెండోసారి పార్లమెంటు సభ్యుని చేసి కేంద్ర మంత్రిగా చూడాలని తద్వారా మన జీవితాలలో వెలుగు నింపుకోవాలని ఈ అవినీతి అక్రమా టీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులను నమ్మకండి. నమ్మకస్తుడు నిరంతరం ప్రజల కోసం పరితపించే కిషన్ రెడ్డికి మద్దతుగా బడుగు బలహీన వర్గాలు నిలవాలని మేకల సారంగపాణి కోరారు. టీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు పార్లమెంటుకు పోటీ చేసే ముందు తన ఎమ్మెల్యే పదవులకు రాజీనామా ఎందుకు చేయలేదని, వారికి ఎలాగైనా ఓడిపోతామని భయంతోనే ఎమ్మెల్యేల పదవులతోనే ఎంపీగా పోటీ చేస్తున్నారని వారికి ఎన్నికలలో డిపాజిట్ కూడా రాదని మేకల సారంగపాణి అన్నారు. వారి అధిష్టానం బలవంతంగా నిలబెట్టిందే తప్ప కిషన్ రెడ్డి మీద పోటీ చేసే దమ్ము ధైర్యం కూడా వాళ్లకు లేదని నిజంగా వారికి నిజాయితీగా ఉంటే ఇప్పటికైనా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలుస్తామని



నమ్మకం ఉంటే మా సవాల్ స్వీకరించాలని మేకల సారంగపాని కోరారు. దయచేసి ఈ వి.ఆర్.ఎష్. కాంగ్రెస్ నాయకుల బాగోతాలను స్లమ్ములో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజల అందరికీ చెప్పి బీజేపీకి ఓటు వేయించాలని సారంగపాణి కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు రవి ప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందటి నాగేశ్వర్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి ప్రకాష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కేఎం కృష్ణ, నవీన్, శ్రీకాంత్, హంస రాజ్, జమ్మికుంట వేణు, సత్యనారాయన, హనుమంతు ముదిరాజ్, సతీష రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే జవహర్ నగర్ కార్పోరేషన్ అభివృద్ధి సాధ్యం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి సాధ్యమని జవహర్‌నగర్ 9వ డివిజన్ కార్పోరేటర్ సంగారెడ్డి శారధ మనోధర్‌రెడ్డి అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పోరేషన్‌లోని 9వ డివిజన్‌లో అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో

## కార్పోరేటర్ సంగారెడ్డి శారద మనోధర్‌రెడ్డి



ఉండాలంటే చెయి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతు ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన తెలంగాణ దళిత వికాస సమితి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ దళిత వికాస సమితి తన సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ ఇతర సభ్యులు సోమవారం బాలానగర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కలిసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ మద్దతును సునీత మహేందర్ రెడ్డి కి ఇవ్వనున్నట్టు తెలియజేశారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తిస్తూ రూపొందించిన కరపత్రాన్ని సమితి సభ్యులతో కలిసి బండి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో దళితులకు ఏదైనా మేలు జరిగింది అంటే అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దళితులకు పక్కా ఇండ్లు భూముల పంపిణీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి ప్రయోజనాలన్నీ కాంగ్రెస్ సహాయం లోనే జరిగాయన్నారు. పార్టీ ద్వారా పొందిన ప్రయోజనాలను గుర్తుంచుకొని మళ్లీ తమ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించడం అభినందనీయం అన్నారు. సమితి అధ్యక్షుడు సిద్ధార్థ మాట్లాడుతూ దళితుల కోసం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అన్నారు. ఇల్లు లేని దళితులకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూములపై యాజమాన్య హక్కు అంబేద్కర్ భాగంగా రూ 12 లక్షల ఆర్థిక సహాయం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధుల కేటాయింపు ఉంటే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోని దళితులకు దక్కాయి అన్నారు. జనాభా ప్రాతిపదికన ఏబిసిడిలు వర్గీకరించి ఎస్సి ఉపగవలానికి ఉపకులాలన్నింటికీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేయగలదన్నారు. అందుకే మేమంతా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శంకర్ , లక్ష్మి , పీటర్, మీసాల రవి, ప్రేమ్ కుమార్, ఉల్లాజి, తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ లో గల పార్క్ ని వాకర్స్ తో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ సమతా నగర్ పార్క్ లో వాకర్స్ విజ్ఞప్తి మేరకు ఈ రోజు వాకర్స్ తో కలిసి పార్క్ ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పార్క్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సానుకూలంగా స్పందిస్తూ పార్క్ లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, ఫుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. అదేవిధంగా పార్క్ లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు అనంత నాగరాజు నూతన గృాఎహా ప్రవేశ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ సీనియర్ నాయకులు త్రిలోక్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాకే తగిలింది . బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో కోఆర్డినేటర్ గా ఉన్న పిడికిటి గోపాల్ చౌదరి సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ బండి రమేష్ తన నివాసంలో గోపాల్ చౌదరికి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృాఎతంగా తీసుకెళ్లాలని గోపాల్ చౌదరికి సూచించారు.

# కంటోన్మెంట్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ అని చాటి చెప్దాం - నివేదిత సాయన్న

## ● గెలిచేది బిఆర్ఎస్ సేననే - రావుల శ్రీధర్ రెడ్డి ● కంటోన్మెంట్‌లో గులాబీ ప్రభంజనం!



డిప్యూటీ సిటి ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జన సునామీ తరలివచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ కు జనమంతా పెద్ద ఎత్తున మద్దతు పలికారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత పలు బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని డ్రామాడినా గెలిచేది బీఆర్ఎస్సేనని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ లో ప్రజా స్పందన చూస్తుంటే నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న 5వ వార్డులోని ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృాఎద్ధిని వివరించారు. నేడు కాంగ్రెస్ పాలనలో పథకాలు బంద్ అవుతున్నాయని గుర్తుచేశారు. సాయన్న సేవలకు గుర్తుగా తనకు ఒక్క అవకాశమివ్వాలని కోరారు. ప్రజాసేవలో అనునిత్యం అందుబాటులో ఉంటానని, సాయన్న పేరు నిలబెట్టేందుకు కృాఎషి చేస్తానని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి కంటోన్మెట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని చాటిచెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు రావుల సతీశ్, యాదగిరి, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంతో ఏర్పడ్డ పార్టీ, తన లక్ష్యాన్ని సాధించడం తోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి దేశానికి రోల్ మాడల్గా నిలిపింది తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి అభివృాఎద్ధికి బాటలు వేసుకుందామని డిప్యూటీ మీద ధనరాజ్ యాదవ్ పిలువునిచ్చారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పిలువునిచ్చారు. సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 17వ డివిజన్ లో కౌసల్య కాలనీలో చిల్డ్రన్స్ పార్క్, ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఆగం రాజు, రాఘువేంద్ర రావ్, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందు ముదిరాజ్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్,ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్ , డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిక్షపతి, బొబ్బా శ్రీనివాస్, మేకల మధుసూదన్,ప్రవీణ్, స్టాలిన్ రెడ్డి, ఆవుల ఎల్లయ్య, మురళి యాదవ్, ముత్యాలు, నాయకులు సాంబశివరెడ్డి, గోపాల కృాఎష్ణ ముదిరాజ్, దివాకర్ రెడ్డి ,విద్య సాగర్, మహిళా నాయకులు సుజాత, రమణి, సంధ్య రాణి, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, యువకులు బద్రి, ప్రవీణ్, ఉమశంకర్, సన్నీ ,మార్నింగ్ వాకర్, స్థానిక అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# హస్తానికి స్నేహ హస్తం అందించిన పిడికిటి

## ● కాంగ్రెస్‌లో చేరిన పిడికిటి గోపాల్ చౌదరి ● నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే పిడికిటి గోపాల్ చౌదరి

## ● ఏ పార్టీలో చేరినా ఆ పార్టీకి సోషల్ మీడియా వారియర్ ● కాంగ్రెస్ పార్టీలో చక్రం తిప్పుతున్న శేరి సైతం పిడికిటికి అండ



కే.పీ.హెచ్.బీ.కాలనీ, మేజర్ న్యూస్: ప్రముఖ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి హస్తానికి స్నేహ హస్తం అందించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గం లో కీలకంగా వ్యవహరిస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి గోపాల్ చౌదరి కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేరవేసేందుకు కృాఎషి చేయాలని పిడికిటి గోపాల్ చౌదరికి సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పిడికిటి గోపాల్ చౌదరి స్పందిస్తూ తాను ఏ రాజకీయ పార్టీలో పని చేసిన పార్టీ సిద్ధాంతాల ప్రకారం పని చేస్తానని చెప్పారు. తనకు వివిధ పార్టీల్లో పనిచేసిన సందర్భంగా సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకంగా మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం



ఆనందంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైతం కృాఎషి చస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

# రంజిత్ రెడ్డి పోటీనే కాదు : కొండా



హైదరాబాద్,మేజర్ న్యూస్;: సార్వత్రిక ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి పోటీనే కాదన్నారు బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. పరిగిలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల్లో తనకు ఏమాత్రం పోటీ ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల్లో తాను 3 లక్షల మెజారిటీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి ఎంపీ పదవీని అడ్డు పెట్టుకొని దాణా స్కాం, కోడిగుడ్ల స్కామ్ లో కోట్ల సంపాదించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం హిందువులు పవిత్రంగా భావించే హనుమాన్ ఆలయాన్ని కూలగొట్టిన నీచమైన చరిత్ర రంజిత్ రెడ్డి అని ఆయన విమర్శించారు. రంజిత్ రెడ్డి లాంటి వ్యాపారులకు చేవెళ్ల ప్రజలు ఈ ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారని విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవ బోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుమారు 12 స్థానాల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ సమావేశంలో బిజెపి పరిగి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కార్యకర్తలు లేనిదే పార్టీకి మనుగడ ఉండదు : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



దుండిగల్ మేజర్ న్యూస్ : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, కార్యకర్త లేనిదే పార్టీ మనగడ ఉండదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను పార్టీ కాపాడుకుంటుందని ఎమ్మెల్సీ , శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే. కేపీ వివేకానందలు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన యువ నాయకులు సాయిరామ్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానందలను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సాయిరాం రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# విద్యావంతులు, మేధావులు రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవాలి : డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

● రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం ● దేశంలో చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలవాలి ●కాంగ్రెస్‌తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రస్తుతం జరగనున్న 18వ లోక్ సభ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పక్షాన నిలబడి, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ సుపరిపాలన అందిస్తు రాష్ట్ర అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ విజయపథంలో నడిపించేందుకు కృాఎషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ చైర్మన్ సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తులు స్వీకరించే విధానం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. సమాచార హక్కు కమీషనర్ల ను మరియు మిగతా అన్ని కమిషన్ లను నియమానికి ప్రభుత్వం ముందుకు రావడం, బీసీ కుల గణన చేపడతామని ప్రకటించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృాఎద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీ పరిచయం చేశారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృాఎద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృాఎతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృాఎద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృాఎద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృాఎహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృాఎషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృాఎద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ బొమ్మరాబోయిన కేశవలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు ఓటర్లను డబ్బులు, మద్యం ద్వారా ప్రభావితం చేసేందుకు కృాఎషి చేస్తున్నారని దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత యువత పైన ఉందని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కేశవలు మాట్లాడుతూ ఓటరు చేతన్యం సి విజిల్ యాప్ పై ప్రతి పౌరుడు అవగాహన కల్పించేందుకు ప్రతి ఆర్ టి ఐ కార్యకర్తలు మరియు విద్యావంతులు కృాఎషి చేయాలనీ పిలుపినిచ్చారు. ఈ సందర్భంగా జలాశధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై అవగాహనం పెంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ఏం ఏ కరీం గారు మాట్లాడుతూ పారదర్శకత కొరకు సమాచారు హక్కు చట్టం ఉపయోగ పడుతుందరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కన్నె బోయిన ఉషా రాణి ఓటు హక్కు ఉపయోగం పై సభ్యులతో ప్రతిజ్ఞ చేపించారు.హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు ఎస్ డి లూకమాన్ అలీ మరియు హెచ్ ఆర్ సి అధ్యక్షుడు సామా రామ్ మోహన్ కార్యదర్శి శంకర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు గెలుపు మనదే : శిరీష సత్తూర్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలువు కాంక్షిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో విస్తృాఎతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళల నుండి అనూహ స్పందన లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారంటీలను అమలు చేసి ప్రజల్లో నిజాయితీని నిరూపించుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు జరిగిందని, ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచడం, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500లోకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం లాంటి పథకాలు చరిత్రలో చారిత్రాత్మక ఘట్టాలన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంపికైన సీనియర్ రెసిడెంట్లకు నియామక ఉత్తర్వులు జారీ



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డాక్టర్ టి రఘునాథస్వామి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ వి మురళీకృాఎష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంపికైన సీనియర్ రెసిడెంట్లకు సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నేతలతో సమావేశం అయిన మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆధ్వర్యంలో నాంపల్లి నియోజకవర్గంకు చెందిన బి.ఆర్.ఎస్. పార్టీ ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బి.ఆర్.ఎస్.నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ లోక్‌సభ ఏన్నికల్లో పార్టీ పటిష్టత,పార్టీ కార్యక్రమాలు,ఓటర్లవద్దకువెళ్ళి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ గెలుపుకోసం అహర్నిశలు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీని ప్రత్యేకంగా ఇన్‌ఛార్జీ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# అమెజాన్ పేతో వ్యయభరితం కాని వేసవి ఉపశమనం కోసం ప్రణాళిక చేయండి!

హైదరాబాద్ ,మేజర్ న్యూస్: అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో మీ ఆదాలు అత్యధికం చేసుకోండి! ప్రైమ్ సభ్యులు అన్ని కొనుగోళ్లుపై 5% వరకు నాన్-ప్రైమ్ సభ్యులు 3% వరకు క్యాష్ బాక్ ను ఆనందించవచ్చు. వేసవి వచ్చేసింది, మీరు కలలు కనే వెకేషన్ గురించి ప్రణాళికను ఆరంభించే సమయం ఇది. ఇలా ఊహించండి, సూర్య కిరణాలు మెరుస్తున్నాయి, అలలు ఎగిసిపడుతుతున్నాయి, సాహసాల ఉత్తేజం అంతా వ్యాపించింది. మీ బీచ్ టోపీలు పట్టుకోండి, ఎందుకంటే మేము మీ వెకేషన్ ప్రణాళికా ఆటను సరికొత్త స్థాయికి తీసుకువెళ్లబోతున్నాం! అమెజాన్ పేతో, మీ ట్రిప్ ను నిర్వహించడం ఎన్నడూ లేనంత సులభం. బుకింగ్స్ ఒత్తిడి విసుగు కలిగించే ప్రయాణాలకు వీడ్కోలు చెప్పండి సౌకర్యం ఉత్తేజభరితమైన బహుమతుల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి సిద్ధంగా ఉంటుంది. విమానాలు, క్యాబ్, హోటల్ బుక్కింగ్స్ నుండి వినోదాత్మకమైన ప్రయాణ గాడ్జెట్స్ వరకు మేము ఉత్తమంగా వేసవి నుండి తప్పించుకునే ప్రణాళిక చేసాము. కాబట్టి, సిద్ధంగా ఉండండి, మీ సన్ స్క్రీన్ తీసుకోండి అమెజాన్ పేతో మీ వేసవి విడిదికి పరుగులు తీయడానికి ప్రణాళిక చేద్దాం! బ్రౌజ్ చేయండి విమానాలు బుక్ చేయండి, అమెజాన్ పేతో మీ ప్రయాణ టిక్కెట్స్ బుక్ చేయడం ప్రారంభించండి, అంతర్జాతీయ విమానాల పై రూ.5000 వరకు తగ్గింపు డొమేస్టిక్ విమానాలపై 10% వరకు తగ్గింపు పొందండి, అనుభవాన్ని ఇబ్బందిరహితంగా, వేగవంతంగా చేయండి. మీ బస అప్ గ్రేడ్ చేయండి: మీ విమానాలు బుక్ అయ్యాక, బస చేయడానికి ఉత్తమమైన ప్రదేశాన్ని కనుగొనే సమయం గురించి ఆలోచించాలి. మీరు ప్రశాంత మైన వెకేషన్ అద్దెకి తీసుకోవాలని లేదా విలాస వంతమైన హోటల్ తీసుకోవాలని ప్రాధాన్యత నిచ్చినప్పుడు, మీ బడ్జెట్ ప్రాధాన్యతలకు సరిపోయే ఎన్నో ఆప్షన్స్ ను మీరు కనుగొంటారు. మీ హోటల్ బసలు బుక్ చేయడానికి అమెజాన్ పేని అన్వేషించండి. మీ బుక్కింగ్స్ పై 30% వరకు ఆనందించండి! సులభంగా క్యాబ్ తీసుకోండి: విమానాశ్రయం నుండి, హోటల్ కు, మీ గమ్యస్థానానికి రాకపోకలు చేయడాన్ని పరిశీలిస్తున్నారా? విచారించకండి, మిమ్మల్ని కాపాడటానికి ఏకైక పరిష్కారం ఇదిగో ఇక్కడ ఉంది! ఉత్తేజభరితమైన బహుమతులతో పాటు బుక్కింగ్ క్యాబ్స్ సౌలభ్యంతో ఓలా, ఊబర్ లపై వన్-క్లిక్ చెల్లింపులతో మీ కుటుంబం యొక్క ట్రిప్స్ ను మరింత వినోదాత్మకంగా చేయడానికి అమెజాన్ పే బ్యాలెన్స్ ను తనిఖీ చేయండి! ఇది మాత్రమే కాదు, ప్రైమ్ సభ్యులు తమ ఊబర్ రైడ్స్ పై 5% వరకు క్యాష్ బాక్ ను కూడా ఆనందించవచ్చు. ఫ్యాషన్ సౌందర్య ఆనందంలో లీనమవ్వండి: అమెజాన్ పేతో .పై షాపింగ్ చేయడం ద్వారా మీ వేసవి ట్రిప్ కోసం మీకు అవసరమైన ప్రతిది మీ వద్ద ఉందని నిర్ధారించండి. ఆధునికమైన ఫ్యాషన్ దుస్తులు, సన్ గ్లాసెస్, ఫ్యాషన్ యాక్ససరీస్ నుండి సౌందర్య అవసరాలైన మాయిశ్చరైజర్స్, ఐలైనర్స్, కాజల్, ప్రైమర్, పెర్ఫ్యూమ్స్, ఫోల్డబుల్ హెయిర్ డ్రైయర్స్, మేకప్ కిట్స్ ఇంకా ఎన్నో వాటి వరకు తలలు తిప్పి మీ వైపు చూసేలా చేయండి. గ్యారంటీ బహుమతులు కూడా ఆనందించడానికి అమెజాన్ పే యూపీఐ ద్వారా చెల్లించండి! కాబట్టి, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రణాళిక చేయండి ఎందుకంటే సౌందర్యం ఎలాంటి ప్రయాణం కోసం వేచి ఉండదు! ప్రయాణ అవసరాలతో కనెక్ట్ చేయబడి ఉండండి: .పై ట్రావెల్ బ్యాగ్స్, ట్రావెల్ అడాప్టర్స్, నాయిస్-కాన్సిలింగ్ హెడ్ ఫోన్స్ వంటి అవసరాలను కొనుగోలు చేయడం ద్వారా ప్రయాణించేటప్పుడు కనెక్ట్ చేయబడి ఉండండి. అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో చెల్లించండి, దీనిలో ప్రైమ్ సభ్యులు 5% క్యాష్ బాక్ ఆనందించవచ్చు, ఇతరులు తమ అన్ని కొనుగోళ్లుపై 3% క్యాష్ బాక్ పొందవచ్చు. ఇంకా, ప్రయాణానికి సరిపోయే టాయిలెటరీస్ నుండి పోర్టబుల్ ఛార్జర్స్ వరకు ప్యాకింగ్ క్యూబ్స్ వరకు, మీ అనుభవం సౌకర్యవంతంగా బహుమాన పూర్వకంగా చేయడానికి అమెజాన్ పేతో చెల్లించండి. అమెజాన్ పేతో ఒత్తిడి లేదా ఇబ్బంది లేకుండా వేసవి నుండి ఉత్తమమైన ఉపశమనం కోసం ప్రణాళిక చేయండి మరియు ఆనందించండి. కాబట్టి కలలు కనడం, అన్వేషించడం,మీ తదుపరి వేసవి సాహసాన్ని నేడే బుకింగ్ చేయడాన్ని ప్రారంభించండి.

# న్యాయవాదుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

## తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల బార్ అసోసియేషన్ల పిలుపు




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని రాష్ట్రంలోని బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు పిలుపునిచ్చారు. హైకోర్టు బార్ అసోసియేషన్ నేతృాఎత్వంలో హైదరాబాద్లో ఆదివారం రాష్ట వ్యాప్తంగా ఉన్న 110 బార్ అసోసియేషన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. రవీందర్ రెడ్డి, డిఆర్ టి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. కె. దేశ్పాండే తో పాటు జిల్లాల నుంచి హాజరైన పలువురు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. జూనియర్ న్యాయవాదులకు రూ. 5 వేల చొప్పున స్టైఫండ్, పదేళ్ల పాటు న్యాయవాద వృాఎత్తిలో ఉండి ఇల్లు లేని వారికి ఇంటి స్థలాల కేటాయింపు వంటి డిమాండ్ల సాధనకు అందరం కలిసి ప్రయత్నిద్దామని తెలిపారు. అలాగే బార్ అసోసియేషన్ పదవీ కాలాన్ని ఏడాది నుంచి రెండేళ్లకు పెంచేలా బార్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అలాగే తెలంగాణ బార్ కౌన్సిల్ బార్ అన్ని బార్ అసోసియేషన్ల సమస్యలపై దృాఎష్టి సారించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన

**యంత్రాంగాన్ని రూపొందించాలి: జికె దేశ్ పాండే ...** ఈ సమావేశంలో డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్ (డి ఆర్ టి) బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. కె. దేశ్ పాండే మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరైన సభ్యులు న్యాయవాద సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాద శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కోర్టు లు విధించే జరిమానాలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందేలా హైకోర్టు రిజిస్ట్రీ ఉత్తర్వులు జారీ చేసిందని, అ డబ్బును బార్ అసోసియేషన్లకు చెల్లించేలా న్యాయాధికారులు ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని అన్నారు. అలాగే ఈకార్యక్రమంలో పలువురు అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుత అసోసియేషన్ కార్యవర్గ పదవీకాల పరిమితి పెంచాల్సి ఉందని అభిప్రయాం వ్యక్తం చేశారు. కొన్ని బార్ అసోసియేషన్లు, ముఖ్యంగా మారు మూల జిల్లాల్లాకు చెందినవి ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు ఎదుర్కంటున్నాయని సమావేశం దృాఎష్టికి తీసుకు వచ్చారు. సిఆర్ పిసి 41 ఎ వల్ల సామాన్య ప్రజలకు ఏమీ ఉపయోగం ఉండటం లేదని, దాని వల్ల న్యాయవాదులు కూడా నష్ట పోతున్నారని, దాని రద్దుకు పోరాటం చేయాల్సి ఉందన్నారు. అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధికి ఏటా కొంత మొత్తం ప్రభుత్వం జమచేసేలా చూడాలని విన్నవించారు.ఈ సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు ఉప్పాల శాంతి భూషన్ రావు, జి సంజీవ రెడ్డి జిల్లెల, సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి నవీన్ కుమార్, డి ఆర్ టి బార్ అసోసియేష్ కార్యదర్శి రాఘవులు, పలు జిల్లా లనుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

### బీజేపీతోనే ముదిరాజ్ అభివృద్ధి : సదానంద ముదిరాజ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ముదిరాజ్ ల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సదానంద ముదిరాజ్ అన్నారు. అనంతరం మే 2 వ తేదీన సాగర్ సొసైటీలో జరిగే ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సదానంద ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కోసం బీజేపీ ఎంతో చేసిందని అయన అన్నారు. అదేవి . దంగా ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీతోనే ఓబీసీల అభివృాఎద్ధి సాధ్యమని ఆయన పేర్కో న్నారు. ఈ సమావేశంలో నీరజా, మాధురి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లొ చేరిన లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్ రావు గారు..... కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్..

# కార్పొరేట్ కళాశాలలు, స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాల మహానాడు జాతీయాధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఫీజుల పేరిట విద్యార్థులు వారి తల్లిదండ్రుల నెత్తురు తాగుతున్న కార్పోరేట్ విద్యా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృాఎష్ణ డిమాండ్ చేశారు. ఎలాంటి శాస్త్రీయ పద్ధతులు , నిబంధనలు పాటించకుండా శ్రీ చైతన్య ,నారాయణ, ఎన్నారై ,గాయత్రి ,రెసిడెన్స్ లాంటి విద్యా వ్యాపార సంస్థలు అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఒక్క సంవత్సరానికి ఒక్కో విద్యార్థి నుంచి రూ 3 లక్షల ఫీజు వసూలు చేయడం వారి రక్తం తాగడమే అవుతుందని



చెప్పారు. తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మాదాపూర్ లోని శ్రీ చైతన్య ,నారాయణ సంస్థలను సందర్శించి అక్కడ ఉన్న పేరెంట్స్ ,సిబ్బంది ,అధికారు లతో మాట్లాడామన్నారు. ప్రభుత్వ విద్యను నాశనం చేస్తూ.. తమ సంస్థల్లో కనీస వసతులను కల్పించ కుండా విద్యను భ్రష్టు పట్టిస్తున్నారని వాపోయారు. కనుక తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులో ఉండేలా ఫీజులను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

### సాహితీ మేఖల 3 పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :సాహితీమేఖల (చండూరు) ఆధ్వర్యంలో 3పుస్తకాల ఆవిష్కరణ రవీంద్ర భారతి లో ఘనంగా జరిగింది.కవి అత్తన్ సుందర దేశికులు రచించిన సుందరా రమం – పద్య గేయ కావ్యం ;కవి అత్తాన్ వరద దేశికులు రచించిన శ్రీక్రిష్ణ చరితామృాఎతం ; వరదా నందలహరి పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.ముఖ్య అతిథి గా డాక్టర్ మామిడి హరిక్రిష్ణహాజరై సాహితీ మేఖల ప్రశస్తిని వివరించారు.తెలంగాణలో పద్య వికాసాన్ని వివరించారు.డాక్టర్.మసన చెన్నప్ప ;డాక్టర్ రంగాచార్య;అంబటిపూడి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి; మంచుకొండ చిన బిక్షమయ్య;డాక్టర్ ఇడికూడా సచిదానందం పాల్గొన్నారు.కార్య క్రమాన్ని సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి వున్నా అంజయ్య సమన్వయము చేశారు

# మిసెస్ ఇండియా తెలంగాణ 2024 పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం,

## పోస్టర్ లాంచ్ త్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆడిషన్స్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్: మిస్సెస్ ఇండియా తెలంగాణ 2024 పోటీలకు భాగ్యనగరం వేదికయింది. ఏపీ తెలంగాణలోని మహిళలు ఫ్యాషన్ రంగంలో రాణించాలనుకునే వారికి ఇది చక్కటి వేదిక అని నిర్వాహకులు మమత త్రివేది తెలిపారు.ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ గత ఏడాది విన్నర్స్ తో కలిసి లాంచ్ చేశారు.మిసెస్ ఇండియా తెలంగాణ అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబవుతోంది. త్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆడిషన్స్ జరగనున్నాయి అని మిసెస్ ఇండియా తెలంగాణ నిర్వహకులు మమతా త్రివేది తెలిపారు. దానికి సంబంధించిన పోస్టర్ ని ఈ రోజు నగరంలో ప్రారంభించారు.ఈ మేరకు మమతా త్రివేది ఆధ్వర్యంలో హైదరాబాద్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు శ్రీమతులు పాల్గొన్ని తమ అనుభావాల ను పంచుకున్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఆసక్తిగల మహిళా మణులు ఆడిషన్స్ లో పాల్గొనవచ్చని మమత త్రివేది తెలిపారు. .. వెబ్ సైట్ లో ఆసక్తిగల మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. వాట్స్ ఆఫ్ నంబర్ 9985845870.ఈ కార్యక్రమంలో మిసెస్ ఇండియా తెలంగాణ 2023, మిసెస్ ఇండియా 2024 మొదటి రన్నరప్ సుమతి చురుకంటి, ఛాయా దేవి మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ 2023 విన్నర్ మిసెస్ ఇండియా 2024 రెండవ రన్నరప్, రాను శర్మ మిసెస్ ఇండియా తెలంగాణ 2023 విన్నర్, మిసెస్ ఇండియా 2024 మొదటి రన్నరప్, జి. స్మితే మిసెస్ ఇండియా తెలంగాణ 2023 రన్నరప్, మిసెస్ ఇండియా టైంలెస్ బ్యూటీ 2024 పాల్గొన్నారు. మహిళలందరూ ముందు కు వచ్చి మిసెస్ ఇండియా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్లాట్ఫామ్లలో ప్రతిభ ను నిరూపించుకోవచ్చు అని తెలిపారు.

### మలక్పేట్ నియోజకవర్గంలోని అక్బర్బాగ్లో పర్యటించిన బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత

అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత సోమవారం మలక్పేట్ నియోజకవర్గంలోని అక్బర్ బాగ్ డివిజన్లోని పల్టన్,దయానంద్నగర్,శుశ్రుత కాలనీ,ఆనంద్నగర్ ప్రాంతాల్లో కె. మాధవి లత ఓపెన్ టాప్ జీప్లో బస్తీల్లో పర్యటించి,పాదయాత్ర నిర్వహించి స్థానికులకు అభివాదం చేస్తూ ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



### సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మల్కాజిగిరి మరింత అభివృద్ధి శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు ఇండియా కూటమితో ఏర్పడే కేంద్ర ప్రభుత్వం నుంచి పాంచ్ న్యాయ్ పథకాలను ప్రజలకు అందజేయబడతాయని అలాగే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మల్కాజిగిరిని అభివృాఎద్ధి చేస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్ర్యకమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ డివిజన్ శ్రీనివాసం అపార్ట్మెంట్స్, తిరు సంకల్ప విల్లాస్ 7వ డివిజన్ శ్రీనివాస నగర్ పార్క్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కెఎస్ఆర్ అభిమానులతో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు వారికి ఉన్న సమస్యలను తెలపడం జరిగింది. దానికి కెఎస్ఆర్ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారానికి తగ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంటి స్థలం ఆక్రమించి సీసీ రోడ్డు నిర్మాణం ఆపై పొలానికి అడ్డంగా కడీల నిర్మాణం

## లబోదిబో మంటున్న బాధితుడు చెలరేగుతున్న రియల్టర్లు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్న బాధితుడు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : మండలంలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా భూములు కొనుగోలు చేసి ఆపై చుట్టు పక్కల రైతులకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో పట్టాదారుని ఇంటి స్థలాన్ని ఆక్రమించి అందులో సిసి రోడ్డు నిర్మించి ఆ తర్వాత అతని పొలంలోకి వెళ్లే దారిని సైతం మూసివేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుని వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన దోస్వాడ వాసుదేవ్ అనే రైతు గ్రామ సమీపంలో తన పొలం ఉండడంతో రహదారి కోసం కొంత పొలాన్ని రోడ్డుగా వాడుకుంటున్నాడు. సర్వేనెంబర్ 58లో తనకు కొంత భూమి ఉండడంతో ఇదే సర్వే నెంబర్లలో తన చెల్లెలు గాడిల అంజమ్మకు 2010 సంవత్సరంలో 0.25 గుంటల భూమిని చెల్లెలికి ఇచ్చాడు. వారసత్వంగా వచ్చిన భూమిలో తన చెల్లెలి కోసం ఇచ్చిన పొలం నుంచి అతని పొలంలోకి వెళ్లేందుకు రోడ్డు కోసం వాడుకుంటున్నాడు. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి తన చెల్లెలు దగ్గర ఉన్న పొలాన్ని కొనుగోలు చేసి నాకు రోడ్డు లేదంటూ ఉన్న రోడ్డును పూర్తి చేసి కడీలు వేశారు. నా పేరున గల ప్లాట్‌లో సీసీ రోడ్డు నిర్మాణం చేసి నా పొలంలోకి వెళ్ళనీయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మా చెల్లెలు అగు గాడిల అంజమ్మకు పొలం ఇచ్చే సమయంలో రోడ్డు కోసం ఆమెతోపాటు వాళ్ళ వారసులు మొత్తం ఒప్పుకున్న అంగీకార పత్రం ఉన్నప్పటికీ అవేవి పట్టించుకోకుండా నా పొలంలోకి వెళ్లే రహదారిని మూసివేసినట్లు ఆయన తెలిపారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి నా దగ్గర ఉన్న అన్ని కాగితాలను పరిశీలించి నాకు న్యాయం చేయాలని, కొంతమంది నా పొలం సమీపంలో మరికొంత భూమిని కొనుగోలు చేసి ఆ భూమికి దారి లేకపోవడంతో దారి కోసం నన్ను ఇబ్బందులకురి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి రాజకీయా కక్షతో నన్ను నా కుటుంబ సభ్యులను మానసిక వేదన గురి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ అవసరాల కోసం వాటర్ ట్యాంకు గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలం ఇచ్చిన నన్ను ఇటీవల భూములకు రెక్కలు రావడంతో ఉన్న రోడ్లను పూడ్చి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గత కొన్ని సంవత్సరాలుగా పోతున్న బాటను యధావిధిగా ఉంచి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# 24గంటల కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌దే

### - ప్రజల పక్షాన కొట్లాడే వ్యక్తి కేసీఆర్ -బీఆర్ఎస్ పార్టీ నేతలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) :24గంటల కరెంట్ అందించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున సోమవారం మండల పరిధిలోని చన్‌వెళ్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 14ఏళ్ల సుదీర్ఘపోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేశారని చెప్పారు. 24గంటల కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన కొట్లాడే వ్యక్తి కేసీఆర్ అని, పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, డైరెక్టర్లు మహేష్, వెంకటేష్, చాకలి కృష్ణ, ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు మద్దెల చింటూ, రాంప్రసాద్, మాధవ్‌గౌడ్, గణేష్, రాములు, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతం : కళాశాల సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) :పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతమైందని మెడికల్ కళాశాల సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... నడవలేని స్థితిలో ఉన్న 120కిలోల మహిళ(50)కు తుంటి ఎముక మార్పిడి చికిత్స చేసినట్లు తెలిపారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స కోసం మహిళ ఎన్నో ఆసుపత్రులు తిరిగిందని, గత వారం పట్నం మహేందర్ మెడికల్ కళాశాలలో అడ్మిట్ అయ్యిందన్నారు.వైద్యులు సాయివిక్రాంత్, వంశీవరణ్య, చంద్రశేఖర్లు ఆమెకు తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. 35సంవత్సరాల మహిళకు డా.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రొమ్ము ఆపరేషన్ చేశామని, ఆ మహిళ ప్రస్తుతం కోలుకుందని తెలిపారు. అదేవిధంగా స్కిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి వైద్యులు డా.హన్మంత్‌రావు బృందావన్‌లు రోటేషన్ ఫ్లప్ సర్జరీ(ప్లాస్టిక్) చేయడం జరిగిందని తెలిపారు. తక్కువ ఖర్చులతో పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో అన్ని సర్జరీలు చేయడం జరుగుతుందన్నారు. గత నెల రోజుల్లో 30ప్లాస్టిక్ సర్జరీలు చేశామని వైద్యులు తెలిపారు. ఈసమావేశంలో కళాశాల డీన్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ బోర్డు ప్రత్యేక డివిడెండ్ కోసం ప్రకటన జారీ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ప్రత్యేక డివిడెండ్ ప్రకటనను పరిశీలించేందుకు తమ బోర్డు ఏప్రిల్ 30న సమావేశ మవుతుందని ప్రకటించింది. ప్రిఫరెన్షియల్ ఇష్యూ/రైట్స్ ఇష్యూ/లేదా ఏదైనా ఇతర మోడ్ ద్వారా ఈక్విటీ షేర్లు/కన్వర్టబుల్ సెక్యూరిటీల జారీని కూడా బోర్డు పరిశీలిస్తుంది లేదా పరిగణించవచ్చు లేదా సరిపోతుందని భావించవచ్చు.అంతకుముందు, కంపెనీ 10:1 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ను (ముఖ విలువ. 10 యొక్క 10 షేర్లను ముఖ విలువ తో10 షేర్లుగా విభజించడం) మరియు 2:1 నిష్పత్తిలో ( ముఖ విలువ యొక్క రెండు బోనస్ షేర్ని) బోనస్ జారీ చేసింది. .1 కలిగి ఉన్న ముఖ విలువ యొక్క ప్రతి ప్రస్తుత ఈక్విటీ షేరుకు.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉంది. ప్రతి క్లయింట్ యొక్క ప్రత్యేకతను ఆలింగనం చేసుకుంటూ, వ్యక్తిగతీకరించిన, వృాఎత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృాఎషి చేస్తుంది. ప్రతి పరస్పర చర్యలో చైతన్యాన్ని వెదజల్లుతూ అత్యుత్తమ వృాఎత్తిపరమైన నిబంధనలు మరియు అభ్యాసాలకు కఠినంగా కట్టుబడి, ప్రతి క్లయింట్కు ఇది అచంచలమైన నిబద్ధతను సమర్థిస్తుంది. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుంది. వారి మద్దతుతో, ఖాతాదారులు తమ లక్ష్యాలను గందరగోళం లేదా ఆందోళన లేకుండా నమ్మకంగా కొనసాగించ గలరు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్‌డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుంది.సత్వర ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా, సులభంగా వ్యాపార వృాఎద్ధిని పెంపొందించడం ద్వారా పోటీలో ముందంజలో ఉండటానికి కంపెనీ ఖాతాదారులకు అధికారం ఇస్తుంది. ఫ్లెక్సీ ఓవర్‌డ్రాఫ్ట్ ఫీచర్ నగదు ప్రవాహ నిర్వహణను సులభతరం చేస్తుంది, అవసరమైన విధంగా నిధులను సులభంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది మరియు సాంప్రదాయ రుణ దరఖాస్తుల సంక్లిష్టతలను తొలగిస్తుందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.

# సరికొత్త స్మార్ట్ ఫోన్‌ను పరిచయం చేసిన రియల్ మీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్ మీ 65 5జి అనేది ప్రపంచంలో మొదటి మీడియా టెక్ డిమెన్సిటీ 6300 5 జి చిప్సెట్ ద్వారా ప్రవేశపెట్టబడినది. ఇది శక్తివంతమైన పనితీరు, మృదువైన ఆపరేటింగ్ అనుభవాన్ని అందిస్తుంది. దీనిలో 50ఎంపిచాలా స్పష్టమైన కెమెరా ఉంది, అది 120హెచ్ జెడ్ కళ్ళకు సౌకర్యాన్ని అందించే డిస్ప్లేతో పాటు టియువి రెయిన్లాండ్ తక్కువ నీలి కాంతి సర్టిఫికెట్ ని కూడా అందిస్తుంది. దీనిలో విభిన్నమైన లైట్ ఫెథర్ డిజైన్ ఫ్లాగ్‌షిప్ స్టైలిష్ చూవు కోసంఫ్లాగ్‌షిప్ రియల్ మీ 65 5జి రెండు ఆకర్షణీయమైన రంగులలో అనగా ఈక పచ్చ మెరిసే నలువు రంగులలో మూడు స్టోరేజ్ రకాలలో అనగా 10499 రూపాయలకు 4జిబి+64 జిబి, 11499 రూపాయలకు 4జిబి+128జిబి, 12499 రూపాయలకు 6జిబి+128జిబి, అందుబాటులో ఉంటుంది. రియల్ మీ 65 5జిబి యొక్క మొదటి అమ్మకం ఏప్రెల్ 26 2024 మధ్యాంనం 4 గంటల నుంచి ఉదయం 12 గంటల వరకు రియల్ మీ డాట్ కాం, ఫ్లిప్‌కార్ట్, ఇతర ముఖ్యమైన స్టోర్స్ లో ఏప్రెల్ 26 నుంచి 30 వరకు జరగనుంది. అమ్మకం జరుగుతున్నప్పుడు కొనుగోలుదారులు ,రియల్ మీ డాట్ కాం, ఫ్లిప్‌కార్ట్, ముఖ్య ఛానెల్స్‌లో 1000 రూపాయల వరకు తగ్గింపును బ్యాంక్ ఆఫర్స్ ద్వారా పొందవచ్చు. ఎస్ బి ఐ, హెచ్ డి ఎఫ్ సి, ఐ సి ఐ సి ఐ, యాక్సిస్( సి సి/ డి సి/ ఈ ఎం ఐ), యాక్సిస్ సి బి సి లో బ్యాంక్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి.

# మాడ్గులలో ఘనంగా మడేలయ్య, ఈదమ్మ బోనాలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం రాత్రి రజకసంఘం ఆధ్వర్యం లో మడేలయ్య, ఈదమ్మ దేవ తల బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మడేలయ్య, ఈదమ్మ దేవతల ఆల యాలను పచ్చట తోర ణాలతో అలం కరించారు. సాయంత్రం బ్యాండు వాయిద్యాల మధ్య మం డల కేంద్రం లోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా ఆల యాలకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు భూతరాజు జంగయ్య, శేఖర్, కృష్ణ, బి. యాదయ్య, బాలకృష్ణ, వెంకయ్య, యాదగిరి, కోనాపురం రాజు, కంచర్ల వెంకటగిరి, జంగయ్య, క్రిష్ణ, రమేష్, శివ, బాలకిష్టి , మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపు ఖాయం : బొక్క నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్29): చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయామని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క న్సింహ్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో గిరిజన మోర్చ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. బీజేపీ ఓటు వేసి మరోక సారి ప్రధానిగా మోడీ ఎన్నుకోవాలని అన్నారు.